నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
సోమవారం | ఫిబ్రవరి 19, 2024 | www.navatelangana.com

ముఖ్యమంత్రి ని కలిసిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగృహంలో నియోజవర్గానికి చెందిన ముఖ్య నాయకులు కలిశారు. ఇటీవల మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ నిర్వహించిన అవిశ్వాస తీర్మానంలో కాంగ్రెస్ వాటికి చెందిన కౌన్సిల్ టీం విజయం సాధించడం కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తి చైర్మన్ కావడం మొదలగు విషయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో పాటు పట్టణ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్య మంత్రి కలిసిన వారిలో రాష్ట్ర పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, ఎమ్మెస్సార్, మున్సిపల్ కి చైర్మన్ ఆనంద్ గౌడ్ వైస్ చైర్మన్ శబరి ఆలీ కౌన్సిలర్లతోపాటు ముఖ్య నాయకులు ఉన్నారు.

కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్న సంజీవరెడ్డి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కార్మికుల సంక్షేమానికి ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారని జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ 'సందర్భంగా రాములు యాదవ్ తదితరులు కేక్ కట్ చేశారు.కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ ఎస్ డబ్ల్యూయూ రాష్ట్ర నాయకులు విజయ్ బాబు, డి.శ్రీనివాసులు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బీఎస్.జయపాల్, ప్రమోద్ కుమార్, జీవరాజు, ఆటో యూనియన్ నాయకులు బాబుమియా,మహేష్ కుమార్, ఆంజనే యులుగౌడ్, రవి, రమేష్, శ్రీనునాయక్, బాష, శీనయ్య శ్రీకాంత్, అసిఫ్ పాల్గొన్నారు.

భద్రతా లేని ఉద్యోగం మాకొద్దు

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్
- ఆశా వర్కర్ల ఆవేదన



నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వాలు మారిన తమ తలరాతలు మారడం లేదని ఆశా వర్కర్లు భద్రతలను ఉద్యోగం కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. కరోనా సమయంలో ఆశా వర్కర్లు డాక్టర్ల కంటే ఎక్కువగా విధులు నిర్వహించారని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లా నాయక్ అన్నారు. ఆశా వర్కర్లు ప్రభుత్వం తమరిని గుర్తించి నెలకు రూ. 28 వేల రూపాయలు జీతం కల్పిస్తూ తమ బతుకులను నెరవేరుస్తారని అనుకుంటే రోజురోజుకు ప్రభుత్వాలు ఓట్ల కోసం తంటాలు పడతారే కానీ తమ సమస్యలకు గురించి ఎవరు పట్టించుకోవడంలేదని తెలిపారు. ఆశావర్కర్లను ప్రభుత్వం ఆదుకో వాలన్నారు. ఎన్నో సార్లు జాతీయ రహదారి పైన నిర్వహించినప్పటికీ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. అధికారులు గానీ, ప్రజా ప్రతి నిధులు గాని పట్టించుకోకపోవడంతో తమ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా కొనసాగుతున్నాయన్నారు. రోజు కూలికి వెళ్తే 500 రూపాయలు వస్తున్నాయన్నారు. ఆశా వర్కర్లు చేస్తున్న పనికి రోజుకు 200 రూపాయలు కూడా చెల్లుబాటు కావడం లేదని వారన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లని ఆదుకోవాలన్నారు. భద్రతా కోసం ఎన్ని పోరాటాలు చేసినా ఫలితం శూన్యమని ఆయన అన్నారు.

రాబోయే ఎన్నికలు దేశ సంపద కాపాడటానికే..

- రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క



నవతెలంగాణ- జడ్చర్ల టౌన్

రాబోయే పార్లమెంట్ ఎన్నికలు పార్లమెంట్ సభ్యుల కోసమో లేక ఇంకెవరికోసమో కాదు కేవలం దేశ సంపద కోసం జరుగుతుందని అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వాగ్దానించారు.శనివారం జడ్చర్లలో నిర్వహించిన పాలమూరు న్యాయ యాత్ర ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ సంపద ప్రజలకే చెందాలి కానీ అదాని కోసమో అంబానీ కోసమో కాదని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజలకు సందేశం ఇస్తున్నారని చెప్పారు.దేశం విచ్ఛిన్నమ్ కాకుండా ఉండాలంటే, దేశసంపద మనకే ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర జడ్చర్ల చేరుకున్న సందర్భంగా అయన మనసులో మాట తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కులగణన ఈ రాష్టం నుంచే ప్రారంభం చేస్తామని మొదటిగా ఇక్కడే చెప్పిన మాట ప్రకారం ఈ రోజు అసెంబ్లీ లో కుల గణన కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఈ విషయం జడ్చర్ల లో చెప్పడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. మహిళలకు త్వరలోనే వడ్డీ లేని రుణాలు ఇచ్చే కార్యక్రమం చెపడాతామన్నారు.జడ్చర్ల లో అనిరుద్ రెడ్డి కి అండగా ఉండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. జడ్చర్లలో ఏ కార్యక్రమం ఏర్పాటు చేసినా రావడానికి సిద్ధం అన్నారు. అంతకు ముందు పాలమూరు న్యాయ యాత్ర చేపట్టిన సీడబ్ల్యూసీనాయకులు వంశీచంద్,జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్ల ను గత తెరాస ప్రభుత్వం ఏమి అభివృధి చేయలేదని, ఇక్కడ ఎమ్మెల్యే అయన అనుచరులు ఆర్థికంగా బలపడ్డారు. తప్ప అభివృద్ధి చేసింది శూన్యం అన్నారు. కార్యక్రమం లో నియోజకవర్గం మండలాల అధ్యక్షులు, ఓబీసీ సెల్, మైనార్టీ సెల్ నాయకులు, జిల్లా అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

కరాటే మార్షల్ ఆర్ట్స్ లోరాణించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలని జిల్లా మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు గంజి అంజనేయులు, సిరి చిల్డ్రన్స్ ఆస్పత్రి డాక్టర్ రాఘవేంద్రకుమార్ అన్నారు. స్థానిక అప్పన్నపల్లిలోని కమ్యూనిటీహాల్ లో ఆదివారం జీకే మాష్టర్ షోటోకాన్ కరాటేడూ ఇండియా మహబూబ్‌నగర్ పట్టణ ఉపాధ్యక్షులు, సీనియర్ మాస్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గంజి ఆంజనేయులు, డాక్టర్ రాఘవేంద్రకుమార్ విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చని అన్నారు. చిన్నారులు కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.జీకే మాస్టర్ షోటోకాన్ చీఫ్ ఫౌండర్ జి.క్రిష్ణయ్య, చైర్మన్ రవికుమార్ బెల్టు గ్రేడింగ్ పరీక్షలను పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ జీకే షోటోకాన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు.మాస్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ బెల్టు గ్రేడింగ్ పరీక్షలో 63 మంది విద్యార్థులు పాల్గొనగా కన్ఫర్మేషన్ బ్లాక్ బెల్ట్ ను ఎం.భూపేష్‌గౌడ్ సాధించగా, ప్రొవిజనల్ బ్లాక్‌బెల్ట్‌లను తిమ్మప్ప, జయవంత్, ఐశ్వర్య, హరిణి,గౌతం, నిషాంత్, వినయ్‌కుమార్, అభినవ్, రాంచరణ్, నవతేజ, సాయినందు పొందినట్లు తెలిపారు. అదే విధంగా ఎల్లో బెల్టు 11 మంది, ఆరెంజ్ బెల్టు 9 మంది, బ్లూబెల్టు 7, మెరూన్ బెల్టు 11, బ్రౌన్ బెల్టు 13 మంది సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



సంఘాల పేరుతో అక్రమ వసూళ్లు?

- ప్రజా ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు
- మహాలక్ష్మి పథకం లో సెర్ప్ (వెలుగు) సిబ్బంది చేతి వాటం
- పట్టించుకొని పాలకులు

మహిళా సాధికారిక సాధించడానికి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చింది.ముఖ్యంగా మహిళా గ్రూపుల ద్వారా కొంత డబ్బులు పొదుపు చేసి బ్యాంకులో జమ చేస్తే బ్యాంకు నుంచి అధిక మొత్తం రుణం పొందే అవకాశమున్నది. దీనిని సంఘంలో ఒకరు చదువుకున్న వ్యక్తి అందరి దగ్గర డబ్బులు తీసుకొని బ్యాంకులో జమ చేయాల్సింది. అదే డబ్బులు తిరిగి రుణ రూపంలో మహిళా సంఘాలకు ముట్టజెప్పేసే బాధ్యత వారికుంటుంది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఆరు సంక్షేమ పథకాలను అమలు చేయడంలోనూ వీరి సహకారం తీసుకుంటుంది. ఇదే అదునుగా చూసి లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలువస్తున్నాయి. బ్యాంకుల నుంచి రుణమిప్పించే విషయంలోనూ ఒక్కో సభ్యురాలి దగ్గర నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నారనే విమర్శలున్నాయి.



నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి /తిమ్మాజీపేట

ఉమ్మడి మహబూబ్‌నగగర్ జిల్లాలో అధికారికంగా 80 వేలకు పైగా ఉన్నట్లు సమాచారం.ఇందులో పది లక్షలకు పైగా సంఘ సభ్యులు ఉన్నారు. వీరంతా సంఘంలో డబ్బులు జమ చేస్తూ క్రమం తప్పకుండా బ్యాంకులో రుణాలు చెల్లిస్తూ వస్తున్నారు. మహిళల అమాయకత్వాన్ని దృష్టిలో పెట్టుకున్న బుక్కీపర్లు వెలుగు సిబ్బంది మహిళలను నిలువునా ముంచుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రంలో గత కొన్ని రోజుల నుంచి సెర్ప్ వెలుగులో పనిచేసే సిబ్బంది తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. చేపట్టిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి మహిళకు మహాలక్ష్మి పేరుతో ప్రతి నెల రూ.2500 ఇవ్వాలని నిర్ణయించారు. దీనిని ఆసరగా చేసుకొని తిమ్మాజీపేట మండల కేంద్రంలోని మహిళ గ్రూపుల సభ్యుల నుంచి ప్రతి మహిళ సభ్యురాలు 60 సంవత్సరాల లోపల వయసు ఉండి సక్రమంగా గ్రూపులో రుణం చెల్లించిన మహిళ సభ్యులు అర్హులు అని తెలిపారు. వారినుండి రూ.150 చెల్లించి పేర్లు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని ప్రభుత్వం తెలిపింది. ఇదే విషయాన్ని ప్రచారం చేస్తూ...రాత్రి వేళలో సభ్యులను ఇంటికి పిలిపించుకుని సెర్ప్ వెలుగు సిబ్బంది తమ ఫోన్లో వెలిముద్ర తో బయోమెట్రిక్ విధానంలో నమోదు చేసుకోవాలని చెప్పి ఒక్కొక్క మహిళ గ్రూప్ సభ్యుల నుండి రూ.150 వసూలు చేస్తున్నారు. తిమ్మాజీపేట మండలంలో దాదాపుగా 712 గ్రూపులు, 8200 సభ్యులు ఉన్నారు. ఒక తిమ్మాజీపేట మండల కేంద్రంలో దాదాపుగా 55 పైగా గ్రూపులున్నాయి. ఒక్కొక్క గ్రూపులో సుమారుగా 12 నుంచి 15 మంది సభ్యులు ఉన్నారు.సుమారుగా 550 నుంచి 650మంది సభ్యుల నుంచి మండల కేంద్రంలో రూ.150 రూపాయలు వసూళ్లు చేస్తున్నారని సమాచారం. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉంటే పెద్ద ఎత్తున వసూళ్లు చేసి ఉంటారని అంచన..? గత నెల మండల ఏపీఎం కు ఇట్టి డబ్బుల వసూళ్ల గురించి తెలిపినప్పటికి సంబంధించిన సిబ్బంది పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం వహించిన కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. అదేవిధంగా మండలంలోని అన్ని సంఘాల గ్రూపులోని మహిళ సభ్యులకు ప్రభుత్వ పథకాలకు ఎటువంటి డబ్బులు చెల్లించకూడదు అని ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తే ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ఉంటాయని సభ్యులు తెలిపారు. దీనిపై సంబంధిత జిల్లా అధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి మండల కేంద్రంలో పని చేసే సెర్ప్ వెలుగు సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల మహిళ సంఘాల సభ్యులు కోరుతున్నారు.



ప్రతి ఒక్కరూ చెల్లించారు

మా గ్రూపులో 13 మంది సంఘం సభ్యులం ఉన్నాం. 12 మంది ఇప్పటికే 150 రూపాయల చొప్పున ప్రతి ఒక్కరూ చెల్లించారు. ఎందుకని అడిగితే అన్‌లైన్లో నమోదు చేసేందుకు తీసు కుంటున్నాను అని చెప్పింది.

సాయిరాం
మహిళ సంఘం(ఏ) షహనాజ్ తిమ్మాజీపేట

రూ.2500 పథకం రావాలంటే ఆధార్ కార్డు రేషన్ కార్డు ఇచ్చాం

ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.2500 పథకం రావాలంటే ఆధార్ కార్డు రేషన్ కార్డు తో పాటు ఒక ఫోటో 150 రూపాయలు ఇవ్వాలంటే మా గ్రూప్ సభ్యులం అందరం ఇచ్చాము. దీంతో అన్‌లైన్ వివరాలు నమోదు చేసింది.

ఇ. ఉమారాణి
స్ఫూర్తి మహిళా సంఘం సభ్యురాలు తిమ్మాజిపేట

డబ్బులు వసూళ్లపై నా దష్టికి వచ్చింది

మాకు మహాలక్ష్మి పథకానికి సంబంధించి ప్రభుత్వం నుంచి మహిళ సంఘాల సభ్యులు అన్‌లైన్లో పేర్లు నమోదు చేసుకోవాలి. అని ఎటువంటి ఆదేశాలు రాలేదు. కేంద్ర ప్రభుత్వం నుండి మహిళ సంఘాల సభ్యుల వివరాలను లోకోస్ యాప్ లో నమోదు చేయాలని ఎటువంటి రుసుము చెల్లించకుండా సంబంధిత గ్రామ సెర్ప్ సిబ్బంది లు చేయాలని మాత్రమే ఆదేశాలు వచ్చాయి. మహిళ సంఘాల సభ్యుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని నా దష్టికి వచ్చింది. అలాంటి వారిపై తగు చర్యల నిమిత్తం పై అధికారులకు సమాచారం ఇచ్చాను.

సెర్ప్ మండల అధికారి ఏపీఎం, తిమ్మాజీపేట

పది టాలెంట్ టెస్ట్ విజయవంతం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ,వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి
- సృజనాత్మకతను వెలికితీసేందుకు, భయాన్ని తగ్గించేందుకు ప్రయత్నం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

విద్యార్థులు పోరాటాలతో పాటు చదువులో రాణించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ,వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎస్సి మోడల్ టాలెంట్ టెస్ట్ విజయవంతగా కొనసాగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. వారు మాట్లాడుతూ ఈ కోషన్ పేపర్ ప్రవేట్ జూనియర్ కళాశాల యూనియన్ జిల్లా అధ్యక్షుడు విజేత వెంకట్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు,భయాన్ని తగ్గించేందుకు ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ టాలెంట్ టెస్ట్ రెండు సెంటర్లలో ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం విద్యార్థులు 3245 మంది విద్యార్థులు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పాల్గొన్నరని తెలిపారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి బహుమతి 10,000 రెండో బహుమతి 5000 మూడో బహుమతి 3000 మరియు షీల్డ్ ఇస్తామని తెలియజేశారు. దానితోపాటు ప్రతి పాఠశాలకు మొదటి మరియు రెండో బహుమతి అందజేస్తామన్నారు. నేటి అధునాతన కాలంలో విద్యార్థులు వారి మేధోశక్తిని పోటీ ప్రపంచానికి అనుగుణంగా పెంపొందుంచుకోవాలని,విజ్ఞాన వంతులుగా,మేధావులుగా తయ్యారవలని ఆయన తెలిపారు.విద్యార్థులు పాఠ్యపుస్తకలతో పాటు,అనేక అభ్యుదయ పుస్తకాలు చదవాలని సమాజాన్ని అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఉద్యమాలతో పాటు విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ లు పెట్టడంతో వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఎస్.ఎఫ్.ఐ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం,వారి సమస్యలపై పోరాడటమే కాకుండా టాలెంట్ టెస్ట్ నిర్వహించి వారిలోని భయాన్ని తీసేసి ప్రతిభను వెలికి తీసేందుకు ఈ టెస్ట్ ను నిర్వహిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నరని ఆయన అన్నారు అలాగే జిల్లా వ్యాప్తంగా గత 15 సంవత్సరాలుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షకు ధీటుగా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని, తెలిపారు. ఈ పరీక్షకు విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు నందు ,ఈశ్వర్ ,శ్రీనాథ్, రాధిక ,రమాదేవి ,తదితరులు పాల్గొన్నారు.



నల్లమల మట్టి మనుషుల అపూర్వ కలయిక

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సతీష్ మాదిగ
- షరతులు లేకుండా కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి :సతీష్ మాదిగ

ముఖాముఖి



నవతెలంగాణ : మీ రాజకీయ జీవితం బీజేపీ ఎలా ముగిసింది ?

దేవుని సతీష్ మాదిగ : నేను మొదటి నుంచి లౌకిక సామాజిక ఉద్యమాలకు చేరువగా ఉండేవాడిని. నాటి నక్సల్ ఉద్యమ మొదలుకొని మాదిగలకు వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగతో చేసిన పోరాటాలు ఆ తర్వాత టీడీపీలో చేరి రేవంత్ రెడ్డి గారితో నా రాజకీయ ప్రస్థానం మొదలైంది. రాజకీయ లక్ష్యం నెరవేరాలంటే ఎమ్మెల్యేగా గెలవాలని అనుకున్నాను. కాంగ్రెస్‌లో అచ్చంపేట నుండి అవకాశం రాదని తెలిసి బీజేపీలో చేరాను. హైందవ సాంప్రదాయాలతో ఉన్న బీజేపీ నన్ను ఆ పార్టీ నుండి బయటకు పంపడానికి చేయని ఎత్తులు లేవు. నాకు టికెట్ ఇచ్చిన తర్వాత తిరిగి వాపస్ తీసుకునే అంత ప్రయత్నం చేసింది. బీఫామ్ సైతం ఇవ్వకుండా సతాయించారు. ప్రచారం కోసం స్టార్ క్యాంపియర్లను సైతం పంపలేదు. ఎన్నికల ప్రచారంలో భాగస్వామ్యం కాకపోగా అధిష్టానం దగ్గర నాపై అనేక ఆరోపణలు చేశారు. అందుకే మనసు చంపుకొని బీజేపీలో ఉండలేక లౌకిక జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో చేరాను. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నాను.



నవతెలంగాణ : కాంగ్రెస్లో అధిష్టానం నుంచి ఎటువంటి హామీ ఇచ్చారు ?

దేవుని సతీష్ మాదిగ : కాంగ్రెస్ బలోపేతం చేయడమే గాక పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించడానికి వచ్చాను. తప్ప నేను ఎటువంటి షరతులు పెట్టలేదు. ఇక ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గం అచ్చంపేట నుంచి గాని అలంపూర్ నుంచి గాని పోటీ చేసే ఉద్దేశాన్ని విరమించుకున్నాను. ఏ షరతుగా ఎలాంటి హామీ తీసుకోకుండా అధిష్టానం ఏ పని అప్పగిస్తే ఆ పని తూచా తప్పకుండా నెరవేరుస్తాను.

నవతెలంగాణ : కాంగ్రెస్‌లో చేరటాన్ని రాష్ట్ర నాయకులు ఎలా స్పందించారు ?

దేవుని సతీష్ మాదిగ : సొంత గూటికి వచ్చానన్న ఆనందం నాలో ఉంది. అంతే స్థాయిలో కాంగ్రెస్లోనూ ఉంది. నేను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో కలిశాను. షరతులు లేకుండా పార్టీలోకి వచ్చి పార్టీని బలోపేతం చేస్తామంటే ఎవరు కాదంటారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేను తిరిగి అదే పార్టీలోకి చేరడాన్ని పార్టీ శ్రేణులు కార్యకర్తలు స్వాగతిస్తున్నాయి.

నవతెలంగాణ : ప్రజలకు మీరు ఎటువంటి పిలుపునిస్తున్నారు ?

దేవుని సతీష్ మాదిగ : నా గురించి ఈ జిల్లా ప్రజలకు ఈ రాష్ట్ర ప్రజలకు కొత్తగా పరిచయం చేసుకోవాల్సిన అవసరం లేదు. దండోరా ఉద్యమం మొదలైనప్పుడు మందకృష్ణ మాదిగ తర్వాత సతీష్ మాదిగకి ఆ పేరు వచ్చింది. ఎప్పటిలాగానే సతీష్ మాదిగను ఈ ప్రాంత ప్రజలు ఆదరిస్తారని కోరుకుంటున్నాను.ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మతమౌఢ్య పార్టీ బీజేపీని మట్టి కరిపించాలని కోరుతున్నాను.

ఒకరికి ఒకరు తోడు నీడై కలిసిమెలిసి ఉండేవారు. పార్టీ ఏదైనా ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఆలోచించేవారు. సామాజిక ఉద్యమాలు చేసి ప్రజల కు అండదండగా నిలిచిన సతీష్ మాదిగ, రాజకీయ ప్రవేశం చేసిన తర్వాత టీడీపీ మొదలుకొని కాంగ్రెస్ దాకా రేవంత్ రెడ్డితో ఆయనకు ఉన్న బంధం విడదీయరానిది. అయితే ఎమ్మెల్యే కావాలన్నా ఆకాంక్షతో అచ్చంపేట నియోజకవర్గం కొంతమేరకు ప్రజల కోసం పనిచేశారు. కాంగ్రెస్‌లో ఉంటే ఎమ్మెల్యే టికెట్ రాదని తెలిసి బీజేపీలో చేరారు. సామాజిక లౌకిక కార్యకర్తగా బీజేపీలో ఉండలేకపోయారు.అందుకు తోడు అతని బీజేపీలో చేర్చుకున్నట్టే చేర్చుకొని రాజకీయంగా పతనం చేయాలని చూశారు. అందుకే పాట్టి మూట సొంత గూడుకు చేరి నల్లమల మట్టి మనిషి. రేవంత్ రెడ్డి తో కలిసి పని చేయాలని ఆలోచనతో ఉన్నానని బలపేతంగా సామాజిక ఉద్యమకారుడు దేవుని సతీష్ మాదిగ నవ తెలంగాణతో అన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
సోమవారం | ఫిబ్రవరి 19, 2024 | www.navatelangana.com

అనారోగ్యంతో మదనాపురం వాసి మృతి

- యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..



నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం పట్టణ కేంద్రానికి చెందిన గంజిల నక్క బుచ్చన్న యాదవ్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మదనాపురం యాదవ సంఘం సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చుతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పరా మర్శించిన వారిలో యాదవ సంఘం నాయకులు కరుణాకర్ యాదవ్,ఆవుల బాలకృష్ణ యాదవ్,సత్యం యాదవ్,శశి యాదవ్, సాయి యాదవ్, జక్కుల రాజు తదితరులు ఉన్నారు.

రైతు పరిశ్రమ పథకంపై ఎమ్మెల్యేకు వినతి



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని తిపుడంపల్లి గ్రామానికి చెందిన కిసాన్ సెల్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి పాండురంగ ఆదివారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీ హరి గారికి పార్లమెంటు ఎన్నికల మేనిఫెస్టోలో రైతుల పరిశ్రమ పథకం చేర్చాలని వినతిపత్రం సమర్పించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు శాశ్వత పరిష్కారం కలగాలంటే రైతు పరిశ్రమ పథకము ఒకటే మార్గమని కావున ఈ విషయాన్ని పార్లమెంటు ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,మల్లికార్జున ఖర్గే దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ కిసాన్ సెల్ అధ్యక్షులు భగవంతు, అమరచిత కిసాన్ సెల్ అధ్యక్షులు కే లక్ష్మి కాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చలో సెక్రెటరియట్‌ను విజయవంతం చేయండి

- ధూప దీప అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు పీ.వీ లక్ష్మీకాంతాచార్యులు



నవతెలంగాణ- పేబ్బేరు

ఈనెల 20న చలో సెక్రటేరియట్‌ని విజయవంతం చేయాలని వనపర్తి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు లక్ష్మీకాంత్అన్నారు. కోరారు. ఆయన మాట్లాడుతూ వేతనాలు సాధిద్దాం ఎజెండా1 పదీప నైవేద్య అర్చకులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించుట, కొత్తగా నియా మాక మైన అర్చకులకు 7 నెలల వేతనములు చెల్లించుట 2 పాత అర్చకులకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాట గురించిఅని అన్నారు.ఇ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు నటరాజు, ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు, మండల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ వర్తింపజేయాలి

- ఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం



నవ తెలంగాణ - ఆత్మకూర్

మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ వర్తింపజేయాలని ఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యం అన్నారు. ఆత్మకూరు మున్సిపల్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కోశాధికారి సి రాజు అధ్యక్షత వహించగా ముఖ్యవక్తగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సూర్యంహాజరై మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్స్‌కు ఈపీఎఫ్ సక్రమంగా ప్రభుత్వ పద్ధతి ప్రకారం కట్ చేయాలన్నారు.అదేవిధంగా కార్మికులకు ఈఎస్ఐ వర్తింప జేయాలన్నారు. అలాగే ఈఎస్ఐ కార్డులిచ్చి జిల్లాలో ఏదైనా ఒక ప్రైవేటు హాస్పిటల్ ను వర్కర్స్ కు కేటాయించి సరైన వైద్యం అందేటట్లు చర్యలు తీసుకోవాలని మరియు గత 7 నెలల క్రితం పెరిగిన వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ కు మెంటెనెన్స్ పరికరాలు ,సబ్బులు, బట్టలు ,అన్ని రకాల వసతులు కల్పించాలని ప్రభుత్వాధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సి హనుమంతు, జిల్లా కార్యదర్శి ప్రసాద్, జిల్లా నాయకులు ఏ సామెల్, ప్రేమరత్నం, జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యన్నా, ఏసేపు, ఇస్మాయిల్, మైను, దశరథ, రమేష్, పద్మ, శివకుమార్, రేణుకమ్మ ,సత్యమ్మలి, తదితరులు పాల్గొన్నారు..

పేదింటి ఆణిముత్యానికి అభినందలు



నవతెలంగాణ- మదనాపురం

చిన్నప్పటి నుండి పేదరికంతో ఉంటూ చదువులు మధ్యలో ఆపేసిన బడుగుల దేవా ఓపెన్లో చదువులను చదువుకుంటూ లక్ష్యాన్ని చేరుకోవడం గర్వించదగ్గ విషయమని దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మదనాపురం మండలం నర్సింగపురం గ్రామానికి చెందిన దేవా పీజిటి పరీక్షల్లో రాష్ట్ర స్థాయి 49వ ర్యాంకును సాధించి గురుకుల ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం హర్షణీయమని కొనియాడారు.యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులను చదువు కోవాలని సూచించారు.అనంతరం శంకరమ్మ పేట గ్రామంలో మండల నాయకులతో కలిసి దేవాని ఘనంగా సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్ల యాదగిరి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,కో ఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు పద్మమ్మ అంజన్న, విజయేందర్ రెడ్డి, శివశంకర్,శ్రావణి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోటివేషన్ క్లాస్

నవతెలంగాణ- ఆత్మకూరు

పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ఆత్మకూరు లోని శ్రీ వాణీ హై స్కూల్ లో ఆదివారం తొమ్మిది మరియు పదవ తరగతి విద్యార్థులకు ప్రముఖ మోటివేషన్ స్పీకర్, ట్రైనర్ గ్రమనంచే మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. గమనం మాట్లాడుతూ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఒత్తిడి ఎలా జయించాలి, పరీక్షల ను ఎలా ఎదుర్కోవాలో ఎలా విజ యం సాధించాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృతి చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు ,ప్రిన్సిపాల్ గంగాధర్,లత ,శ్రీమాలి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి. సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - వీపనగండ్ల.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో వీపనగండ్ల గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల మధ్య ఆర్థిక వ్యత్యాసం, మతాల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. కుల వివక్షత అసమానతలను కొనసాగించే విధంగా మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తుందన్నారు. దేశంలో రోజురోజుకీ నిత్యవసర సరుకులు ధరలు హద్దు అదుపు లేకుండా పెరిగిపోతున్నాయనిన్నారు. బియ్యం ధరలు రెక్కలు వచ్చాయన్నారు. ప్రజల కొనుగోలు శక్తి దెబ్బ తినే విధంగా ఉపాధి ఆదాయం తగ్గిందన్నారు. మనదేశంలో యువత 65శాతం వరకు ఉన్నారు. వీరిలో గణనీయమైన



సంఖ్యలో ఉపాధి ఉద్యోగం కరువై నిరుద్యోగులుగా తిరుగుతు న్నారన్నారు. బీజేపీ ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నేటికీ అమలు చేయకపోవడం దారుణమైన విషయమన్నారు. ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పొరేట్లకు లాభాలు కట్టబెడుతుందన్నారు.పనుల భారాన్ని పేదలపై పెద్ద ఎత్తున పెంచారన్నారు పరోక్ష పన్నులపై, నిత్యవసర సరుకులపై జీఎస్టీ వేస్తున్నారన్నారు. ధనికులపై వేసే ప్రత్యక్ష పన్నులు మాత్రం ఇతర దేశాలలో 30 శాతం ఉండగా మనదేశంలో 25 నుండి నీ శాతం మాత్రమే విధిస్తున్నారు అన్నారు ఒక రకంగా ధనికులకు ఒకరకంగా పన్నుల విధానం వేస్తూ ఇది కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన ప్రభుత్వమన్నారు. కాబట్టి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు .ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి ,మండల కమిటీ సభ్యులు ఆశన్న, ఈశ్వర్ నాయకులు వెంకటేశ్వర గౌడ్, రామకృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు

'రాష్ట్ర సదస్సులు జయప్రదం చేయండి'

నవతెలంగాణ- తాడూర్

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండని డిహెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ అన్నారు. ఈనెల 19 20 తేదీలలో హైదరాబాదులో జరుగుతున్న ఏఐడిఆర్ఎం జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా మొదటి రోజు 19వ తేదీన బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో "మనువాదంబిదళితులుబిరాజ్యాంగం"అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించి తలపెట్టినట్లు ఈ కార్యక్రమ జయప్రదానికి దళితులు ప్రజాతంత్ర వాదులు దళిత ఉద్యోగులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ పిలుపునిచ్చారు ఆదివారం తాడూరు మండల కేంద్రంలో రాష్ట్ర సదస్సు మరియు జాతీయ సమావేశాల కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా కొమ్ము భరత్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ ఏర్పడిన అనంతరం రాజ్యాంగం కల్పించిన దళితుల హక్కులపై దాడిని తీవ్రతరం చేస్తుంది అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్



చట్టాన్ని అమలు చేయకుండా వారి నిధులను పక్కదారి పట్టిస్తూ ఆ వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు నిత్యవసర వస్తువుల ధరలను పెంచడంతోపాటు కూరగాయలు గ్యాస్ పెట్రోల్ డిజిల్ ధరలు అడ్డగోలుగా కేంద్ర ప్రభుత్వం పెంచి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు ధరలను నియంత్రించడంలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. కులాంతర వివాహం చేసుకున్న వారిపై దాడులు బహిరంగ హత్యలు పెరిగిపోతున్నాయి బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితుల మానప్రాణాలకు రక్షణ కరువైందని దాడులు హత్యలు అత్యాచారాలు నిత్యకృతంగా జరుగుతున్నాయని వీటి నియంత్రించడంలో కేంద్రం ఘోరంగా వైఫల్యం చెందిందని దోషుల పక్షాన నిలబడుతూ అగ్రవర్ణాలకు మరింత ఊపునిస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు యూపీఏ ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల చట్టం ఉపాధి హామీ చట్టం ఇతర హక్కులను బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆయన అన్నారు నిన్న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బాజ్ పూర్ గ్రామంలో ఐదుగురు దళిత చిన్నారులు తాగునీటి కోసం బావిలోకి దిగి తాగితే వారి చేతులు కట్టివేసి తీవ్రంగా కొట్టి చిత్ర హింసలు పెట్టిన ఘటన యావత్ సమాజానికి కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని దళిత బంధు పథకాన్ని కొనసాగించాలని ఎస్సీ కార్పొరేషన్ రుణాలను గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టిందని ఈ ప్రభుత్వమైనా లబ్ధిదారులందరికీ తక్షణమే అందజేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ నాయకులు వెంకటయ్య శేఖర్ కొమ్ము భార్గవ్ బాహుగుణ రాజు అనిల్ తదితరులు పాల్గొన్నారు

వివాహ వేడుకల్లో ఆల హజారు



నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు షబ్బీర్ కుమారుడు మహమ్మద్ ఆరిఫ్ నిఖా వివాహ వేడుకలు కొత్తకోట మండల కేంద్రంలోని క్యూఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగింది. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మండల నాయకులతో కలిసి హాజరై నూతన వరున్ని ఆశీర్వదించారు.అనంతరం శంకరమ్మ పేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాములు, స్రవంతి వివాహ వేడుకల్లో హజరైయ్యారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ,యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మాజీ సర్పంచులు విజయేందర్ రెడ్డి,శివశంకర్,పద్మమ్మ అంజన్న, నాయకులు,కార్యకర్తలు అభిమానులు ,తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండలం తిరుమల శేఖర్ నెల క్రితం మృతి చెందారు. వారి కుటుంబం "తిరుమల పద్మ"కి ఆదివారం మక్తల్ నియోజకవర్గం ప్రజా భవన్ లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఐదు లక్షల రూపాయల చెక్కు విరాళం అందజేశారు. వారి కుమార్తె ఎడ్యుకేషన్ పరంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అమరచింత మండల చేనేత కార్మికులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి పీసీసీ చైర్మన్ కల్లుగీత సెల్ డిపార్ట్మెంట కేశం నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, అరుణ్ కుమార్ అమరచింత టౌన్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్యాం కుమార్, దేవరకొండమోహన్, చంద్రమోహన్ శ్రీనివాస్ ,ఆత్మకూరు అక్షర టెక్నో స్కూల్ చైర్మన్ నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య



నవతెలంగాణ- కందనూలు

ఈ సినిమాకు బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ దన్నోజు అరవింద్ చారి,మరియు ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ చైర్మన్ వి, జయశంకర్ వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున నేషనల్ హై స్కూల్లో తెలంగాణ రైతంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పై సినిమాను నిర్మించాలని దర్శకుడు సేనాపతి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల తెలంగాణ పోరాటయోధుల అభిప్రాయాలను సేకరిస్తూ ఆదివారం మనం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి రావడం జరిగింది, దీనిలో భాగంగా ఉద్యోగ, సంఘాలు, కుల సంఘాలు, కవులు, కళాకారులు, మేధావుల తో సమావేశం జరిగింది, దీనిలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా బిసి పొలిటికల్ జేఏసీ కన్వీనర్ ధనోజు అరవింద్ చారి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అంటూ నిజాం పాలనలో దొరలు రజాకర్లు భూములను ఆక్రమించి నీటి పైన చెట్టు పైన పంట పైన పనులు వేస్తూ చిత్రహింసల గురి చేసేవారని అన్నారు, దీనిలో భాగంగా దొడ్డి కొమరయ్యతిరుగుబాటు చేయడంతోదొరలు కాల్చి చంపడంతో తొలి అమరుడైన మహానుభావుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్టు చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల వారి త్యాల ఫలితంగా వచ్చిన తెలంగాణ ఇలాంటి చరిత్రకాలినటువంటి మహానుభావులను వెలికి తీసి సినిమాను తీస్తున్న సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ నుంచి వారికి ఎలాంటి సహాయ సహకారాలన్న వారికి వెన్నంటే ఉండి సహకరిస్తామని అన్నారు.

వివాహ వేడుకలో కొల్లాపూర్ జెడ్పీటీసీ



నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం, కుడికిళ్ళ గ్రామంలో జెట్టి బలరాముని కుమారుడు లక్ష్మణ, శిల్పా గార్ల వివాహ వేడుకల్లో కొల్లాపూర్ జెడ్పిటిసి జూపల్లి భాగ్యమ్మ రఘుపతి పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


మట్టి పట్టు.. కోట్లు కొల్లగొట్టు

నవతెలంగాణ-కందుకూరు

మట్టి పట్టు.. కోట్లు కొల్లగొట్టు. మట్టి మాయగాళ్లకు అడ్డు లేదూ అనుమతి లేదూ తవ్వడే తవ్వడు. అసైన్డ్ భూములే లక్ష్యంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. అంతా మా ఇష్టం.. దోపిడీ దోపిడీ ఎవరూ ఏం చేయలేరు అనే విధంగా మట్టి మాఫియా దందా జోరుగా జరుగుతున్నాయి.అనుమతులు లేకుండానే అక్రమంగా మట్టి దందా కొనసాగుతుంది. కందుకూరు, మహేశ్వర మండలాలలో కొన్ని నెలల నుండి యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారో ఏమో ఎవరికీ తెలీయదు. పాపం వారికి తీరిక లేనట్టు ఉంది. అన్ని రాజకీయ పార్టీల అండదండలతోనే మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ అనుకుంటున్నా మాటలే ఇవి. రాత్రిళ్ళు అయితే చాలు టిప్పర్ల శబ్దాలు వినిపిస్తుంటాయి. కొంతమంది వక్రబుద్ధి కలిగిన అధికారుల వల్ల రెవెన్యూ వ్యవస్థకు, పోలీసు వ్యవస్థకు అప్రతిష్ట పాలౌవుతుందనీ గుసగుసలు వినబడుతున్నాయి. పోలీసులకు, రెవెన్యూ అధికారులకు స్థానికులు సమాచారం ఇచ్చిన వెంటనే అక్రమట్టి గాళ్లకు సమాచారం అందుతుందనీ పలు ఆరోపణలు ఉన్నాయి. దీనికి కారకులు ఎవరు? పోలీసులు, రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు సమాధానం చెప్పాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అసైన్డ్ భూములలో టన్నులకొద్దీ మట్టి తవ్వకాలు

మండలంలో 35 గ్రామపంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామాల్లో అసైన్డ్ భూములు ఉన్నాయి. కొంతమంది రైతులు పంటలు పండించుకుని సాగు చేసుకుంటున్నారు. వ్యవసాయానికి అనుకూలంగా లేని కొన్ని భూములు ఉన్నాయి. కొన్ని భూములు నల్ల మట్టి, కొన్ని భూముల్లో ఎర్ర మట్టి ఉంది. రాత్రి అయితే చాలు జేసీబీ , హిటాచీలు, టిప్పర్లు అసైన్డ్ భూములలో టన్నులకొద్దీ మట్టి తవ్వకాలు



జరుపుతున్నారు. స్థానికులు ఇచ్చిన సమా చారంతో చేసేది ఏమీ లేక కొంతమంది మట్టి అక్రమార్కులపై సంబంధిత అధికారులు నామమాత్రము కేసులు నమోదు చేసి, జేసీబీ, కొన్ని టిప్పలను సీజ్ చేసి జరి మానా విధిస్తున్నారు.

నామమాత్రంగానే దాడులు

అక్రమ మట్టి దారుల పై నామమాత్రంగానే దాడులు నిర్వహించి చేతులు దులుపుతున్నట్లు రెవెన్యూ సిబ్బంది పై, పోలీసులపై పలు ఆరోపణలున్నాయి. మండల ప్రజ లు అంటున్నారు.

అక్రమార్కులు ఈ మట్టింది ఎక్కడ చేరవేస్తున్నారు ? పగలు లేదు రాత్రి లేదు, టన్నుల కొద్ది మట్టి తవ్వకాలు

రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు వ్యవసాయ భూము లను కొనుగోలు చేసి, ఇళ్ల స్థలాలు లేఔట్‌లో, రోడ్ల నిర్మా ణం కోసం ఈ మట్టిని తీసుకున్నట్లు తెలుస్తుంది. అక్రమా ర్కులు ఈ మట్టిని తవ్వి రియల్ వ్యాపారుల వెంచర్లలో రోడ్ల నిర్మాణం, గుంతలు మిట్టలు, ఖాళీ స్థలాలను ఎత్తు పెంచుకోవడానికి, మట్టి తరలిస్తున్నట్లు తెలిసింది. దీంతో పాటు ఇటుక బట్టీలకు తరలింపు కొనసాగుతుందని తెలిసింది.

మైనింగ్ శాఖ అనుమతులు లేకుండానే తవ్వకాలు

మైనింగ్ శాఖ అనుమతులు లేకుండానే తవ్వకాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ పచ్చని పంట పొలాలను గుంతల వలయాలు ఏర్పాటు చేస్తున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మాయగాళ్లు

మండల పరిధిలోని నేదునూరు, లేమూరు, ఆకుల మైలారం, జబ్బర్ గూడ, తిమ్మాపూర్, గుమ్మడపల్లి, మాదాపూర్, గూడూరు కొనలగూడ ముచ్చర్ల, దన్నారం, మురళీనగర్, మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామం నుండి మట్టి తవ్వకాలు జరుపుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న మాయగాళ్లను మైనింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు అంటున్నారు. ఇది ఇలానే కొనసాగితే రాబోయే కాలంలో వర్షాలు తక్కు వగా పడితే బోరు బావులలో నీళ్లు ఎండిపోయి ప్రజలకు నీటి కష్టం తప్పదు. కనీసం పంటలు పండించు కోవడానికి కూడా వీలు కాదని నిపుణులు హచ్చరిస్తున్నారు

వివాహ వేడుకలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెనక గ్రామానికి చెందిన మందని సాయి ఆహ్వానం మేరకు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రయ్య యాదవ్, సర్పంచ్ రాధా బాలస్వామి, ఎంపీటీసీ రవికుమార్, మాజీ ఎంపీటీసీ కరుణ యాదవ్, మాజీ వార్డ్ నెంబర్ బై రాముడు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | ఫిబ్రవరి 19, 2024 | www.navatelangana.com



రైతులకు మధ్యాహ్న భోజనం

నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో వేరుశనగ పంటను విక్రయించడానికి వచ్చిన రైతులకు సీబీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారంభించారు. రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ వేరుశనగ పంటలు విక్రయించడానికి వచ్చిన రైతులు ఉన్నారని, రైతుల ఆకలి దృష్టిలో పెట్టుకొని మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశామన్నారు. మార్కెట్ యార్డ్ సిబ్బంది, కమిషన్ దారులు రైతులకు ఇబ్బందులు లేకుండా కనీస మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించలేదు : ఎమ్మెల్యే

నవతెలంగాణ-తాడూర్

ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాల భవనం ప్రారంభోత్సవంలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ప్రోటోకాల్ పాటించకుండా తమను పిలిచి అవమానపరిచారంటూ ఎమ్మెల్యే కుచుకుల రాజేష్ రెడ్డి ధ్వజమెత్తారు. దీంతో కాంగ్రెస్ నేతలు జిల్లా విద్యా అధికారిపై దాడికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సిర్సవాడ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన నిర్వహించారు. వివరాలలోకి వెళ్తే గత ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తన ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారా సిర్సవాడ ఉన్నత పాఠశాలలో నిర్మించారు. అనంతరం ఎన్నికలు రావడంతో మర్రి జనార్దన్ రెడ్డి ఓటమిపాలయ్యారు. పాఠశాల భవన నిర్మాణం పూర్తయిన ప్రభుత్వానికి అప్పజెప్పాల్సింది. నేడు విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రారంభం కాగా కూచుకుల రాజేష్ రెడ్డిని పిలిచి అవమానపరిచారంటూ కాంగ్రెస్ శ్రేణులు మండిపడ్డారు.

రవి కుటుంబానికి అండగా తోటి మిత్రులు..



నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకోండపేట గ్రామానికి చెందిన తిరుమని రవి గౌడ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మృతి చెందిన రవిగౌడ్ కుటుంబానికి తన తోటి పదో తరగతి స్నేహితులందరూ కలిసి రూ.34వేల ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. తిరుమని రవి ఊరుకొండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్నాడు. తనతో పాటు చదువుకున్న సాటి మిత్రులైన 2000-2004 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రులు రవి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రకాడ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మిత్రులు మమత, నాజీయా, సుమతి, శంకర్, అశోక్ రెడ్డి, శివశంకర్, కొండల్, ఖుర్షిద్, రాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-అచ్చంపేట

కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను భవన నిర్మాణ, తాపీ కార్మిక సంఘం కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ సూచించారు. ఆదివారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రతి కార్మికుల ఇంట్లో ఆడకూతురు వివాహం జరిగితే రూ.30వేల ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తుందని, అదేవిధంగా పనులు జరుగుతున్న చోట ప్రమాదానికి గురైతే ఆస్పత్రి ఖర్చులకు కూడా ప్రభుత్వ ఆర్థిక సాయం చేస్తుందన్నారు. ప్రతి కార్మికుడు కార్మిక శాఖ నుండి లేబర్ కార్డు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఉన్నారు.

అమెరికన్ బ్లడ్ బ్యాంక్ సందర్శన



నవతెలంగాణ-కందనూలు

అట్లాంటా అమెరికన్ రెడ్‌క్రాస్ ఆహ్వానం మేరకు అమెరికాలో పర్యటిస్తున్న జిల్లా రెడ్‌క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి ఆదివారం అట్లాంటాలోని అమెరికన్ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకనీ సందర్శించారు. అమెరికాలో ఉన్న ప్రపంచ స్థాయి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌నీ సందర్శించి అక్కడ బ్లడ్ బ్యాంక్‌లో ఉపయోగిస్తున్న సాంకేతికతను అదునూతన పద్ధతులను అమెరికన్ రెడ్‌క్రాస్ సభ్యులతోతెలుసుకున్నారు. జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బ్లడ్ బ్యాంక్‌ను ఆధునిక సాంకేతికతతో త్వరలో ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సీఓసీకీ ఎంపికైన విద్యార్థులకు అభినందనలు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ నిర్వహించిన పరీక్షలలో పెద్దకొత్తపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో చదువుతున్న 29మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసి ఎంపిక అయ్యారని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ అకుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో బైపీసీలో 20మంది, ఎంపీసీలో 9మంది విద్యార్థులు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయానికి ఎంపిక అయ్యారన్నారు. ఈ ఎంపికకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ఎస్సైకి ఘన సన్మానం



నవతెలంగాణ-వంగూరు

మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై పి.మహేందర్‌కు ఆదివారం మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి భగవాన్తు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతకు విఘాతం కలిగించకుండా అందరూ సహకరించినట్లయితే శాంతియుతంగా సమస్యలను పరిష్కరించడంలో ముందు ఉంటానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిన్న జెట్టి వెంకటేష్, జిల్లా కన్వీనర్ మబ్బు మల్లేష్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు చింత రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డి భగవంతుడు, నాయకులు అంతయ్య, మల్లేష్, కృష్ణయ్య, బాలకృష్ణ, అంజన్‌కుమార్ పాల్గొన్నారు.

వరినాట్ల కాలిబాటపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-తెలకపల్లి



మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వ్యవసాయ రావేప్ విద్యార్థులు ఆదివారం గ్రామ రైతులకు వరి పంట పొలాల్లో వరి నాట్ల కాలిబాటపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థినీలు మాట్లాడుతూ వరిలో కాలిబాట రెండు మీటర్ల దూరానికి 30 సెంటీ మీటర్ల కాలిబాటలు వదులుకోవాలని వాటి ద్వారా పైర్లకు వేరుకు గాలి వెలుతురు బాగా తగలడంతో పాటు పంటకు సుడిదోమ నివారణ జరిగి వరిలో అంతర కృషి పనులు చేయడానికి వీలవుతుందని తద్వారా పంట బాగా పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థినిలు ద్వారకామయి, విశ్వతేజ, అనుజ, శ్వేత, సుభద్ర, రైతులు పాల్గొన్నారు.

పట్ట పగలే వెలుగులు

ఆరు నెలలుగా రాత్రి, పగలు వెలుగులు, గ్రామ కార్యదర్శులు, తాజా మాజీ సర్పంచుల నిర్లక్ష్య వైఖరి, స్పెషల్ ఆఫీసర్లు వచ్చిన పర్యవేక్షణ కరువు, పలు వీధులు చిమ్మ చీకట్లోనే ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని విద్యుత్ ఆదా, గ్రామపంచాయతీకి అధిక బిల్లులు తగ్గుముఖం.

- మధ్యానమైనా లైట్లు వెలుగుతున్న వైనం
- స్పెషల్ అధికారుల పర్యవేక్షణ కరువు
- వీధిలైట్లకు ఆన్, ఆఫ్ ఉన్నట్టా.. లేనట్టా..?
- గ్రామపంచాయతీకి అధిక బిల్లులు వస్తున్నాయని గ్రామస్తుల ఆరోపణ



నవతెలంగాణ - ఉప్పునుంతల

నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని తాడూరు, పిరాట్వానిపల్లి, రాయిచేడు గ్రామ పంచాయతీలలో పట్టపగలు వీధి దీపాలు వెలుగుతున్నాయి. గ్రామాలలో వందలకొద్దీ ఎల్ఈడి లైట్లు విద్యుత్ కాంతితో విరజిల్లి మిల మిల మెరుస్తూ దర్శనమిస్తున్నాయి. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ప్రభుత్వ అధికారులు చెబుతున్న కిందిస్థాయి అధికారులు మాత్రం ఎలాంటి చలనం లేకుండా వ్యవహరిస్తున్నారు. విద్యుత్ దీపాలపై కలెక్టర్ గ్రామ సర్పంచ్, కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేకతారు చేశారు. దీంతో గ్రామ పంచాయతీకి అధిక బిల్లులు వస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్‌ను పొదుపుగా సమయానికి వాడుకునేలా చూడాలని థర్డ్ లైన్‌కి లేని వాటికి ఆన్ ఆప్‌లు ఏర్పాటు చేసి రోజువారి విధిగా సాయంత్రం వేళలో ఆన్ చేసి ఉదయాన ఆఫ్ చేయాలని ఆయా గ్రామ ప్రజలు కోరారు. కొన్ని వీధిలైట్లకు ఆన్ ఆఫ్ ఉన్న పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నట్లు, పలు వీధులలో బల్బులు వెలగకపోయినా నెలలు గడిచిన వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడం చిమ్మ చీకట్లో బయటికి అడుగు పెట్టాలంటే భయాందోళనలకు గురవుతున్న కాలనీవాసులు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ఈ నిర్లక్ష్యానికి అడ్డుకట్టు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

పాఠశాల ప్రారంభోత్సం వాయిదా : డీఈఓ



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లాలోని జడ్పీహెచ్ఎస్ సిర్సవాడ పాఠశాల ఆదివారం ప్రారంభోత్సం వాయిదా వేసినట్లు డీఈఓ గోవిందరాజులు ఆదివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం నాగర్‌కర్నూలు ఎమ్మెల్యే కె.రాజేష్ రెడ్డిని, భవన నిర్మాణ దాత ఎంజేఆర్ ట్రస్ట్ అధ్యకుడు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని, ప్రజా ప్రతినిధులు అందరినీ ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించడం జరిగింది. ఎంజేఆర్ ట్రస్ట్ అధ్యకుడు మర్రి జనార్ధన్ రెడ్డి వారి అనుచరులతో ముందుగానే వచ్చి ప్రధానోపాధ్యాయుడు వద్దని వారించినప్పటికీ వినిపించుకోకుండా వారు స్వయంగా తెచ్చుకున్న రిబ్బన్‌ను పాఠశాల గేటుకి కట్టి ప్రారంభించారు. లోపలికి వచ్చి శంకుస్థాపన శిలాఫలకాన్ని (2022 సంవత్సరానికి సంబధించినది) ప్రారంభించారు. ఆ తదుపరి ఎమ్మెల్యే కె.రాజేష్‌రెడ్డి వచ్చినపుడు గ్రామ స్తులు విషయాన్ని ఆయనకు తెలుపగా, వెంటనే ప్రధానోపాధ్యాయుడు ఎంఎల్ఏతో చర్చించి ఎంజేఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు మర్రి జనార్ధన్‌రెడ్డి వారి అనుచరులు ముందు గానే వచ్చి ప్రోటోకాల్‌ను ఉల్లంఘించి రిబ్బన్ కటింగ్ కార్యక్రమం చేసినందున ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రద్దు చేశామని డీఈఓ వెల్లడించారు. తదుపరి ప్రారంభోత్సవ కార్యక్రమం తేదీని తర్వాత తెలియజేస్తామని ఆయన తెలిపారు.

నా చివరి శ్వాస వరకు ప్రజాసేవ చేస్తా : మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-తాడూరు



నా చివరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటానని ఎంజేఆర్ ట్రస్ట్ అధినేత, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం తన ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్పొరేట్‌కు ధీటుగా అన్ని మౌళిక సదుపాయాలతో నిర్మించిన సిర్సవాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తూ కార్పొరేట్ స్థాయిలో అన్ని మౌళిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలాల నిర్మాణంలో భాగంగా తమ ఎంజేఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2కోట్ల 50లక్షలతో నిర్మించిన రెండో పాఠశాల తాడూర్ మండలంలోని సిర్సవాడలోనిదన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించిన శుభ పరిణామమని ట్రస్ట్ అధినేత మర్రి జనార్ధన్ రెడ్డి, ఆయన సతీమణి మర్రి జమున రాణి, ఆయన సోదరుడు మర్రి వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మొదటి పాఠశాల తిమ్మాజీపేట్ మండల కేంద్రంలో నిర్మించడం జరిగిందన్నారు. రెండో పాఠశాల ఈ సిర్సవాడ గ్రామంలో మూడో పాఠశాల తాడూర్ మండల కేంద్రంలో, నాలుగో పాఠశాల కుమ్మేరా గ్రామంలో నిర్మించడం జరిగిందన్నారు. మరికొన్ని రోజుల్లో తాడూర్ కుమ్మేర పాఠశాలలను ప్రారంభిస్తామని తెలిపారు. తన చివరి శ్వాస వరకు తమ ట్రస్ట్ ద్వారా ప్రజాసేవ చేస్తూనే ఉంటానన్నారు. రాబోయే రోజుల్లో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంకా అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. సమాజంలో డబ్బులున్న వాళ్ల చాలా మంది ఉన్నారని, వాళ్ళు సమాజసేవకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గోవిందరాజులు, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి మండలాధ్యక్షుడు యారా రమేష్, తిరుపతి రెడ్డి, అనిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ఉప్పునుంతల





ఉప్పునుంతల కేంద్రం ప్రభుత్వ బాలుర ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న గాజుల వెంకటేష్ తయారు చేసిన జియోబోర్డ్ టీఎల్ఎంకు, పద్మావతి తయారు చేసిన మానవ శరీరం నిర్మాణం టీఎల్ఎంకు వారిని బెస్ట్ టీఎల్ఎం మేకర్‌లుగా టీఎస్‌టీఎల్ఎం గ్రూపు వారు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బోయడ నర్సయ్య ఆధ్వర్యంలో ఎంపిక చేసి అభినందిస్తూ ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్, పద్మావతిలకు మండల విద్యాశాఖ అధికారి రామారావు, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి చంద్రశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, బాలమణి, శ్రీనివాస్‌లు అభినందనలు తెలిపారు. బోధనోపకరణాలు(టీఎల్ఎం)ను స్థానిక పరిసరాల్లో లభించే కాస్ట్/నో కాస్ట్ మెటీరియల్‌తో తయారు చేసి వాటి ద్వారా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా కృత్యాధార బోధన చేస్తూ నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నామని వెంకటేష్, పద్మావతి తెలిపారు. విద్యార్థులు వినడం, చూడటం కంటే స్వయంగా చేయడం ద్వారా, కృత్యాల్లో పాల్గొనడం ద్వారా అనుభవాలతో అభ్యసనంతో ఎక్కువగా నేర్చుకొంటారని దాని కోసం టీఎల్ఎంలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ జియోబోర్డ్‌తో ఆకారాలు, సంఖ్యలు, సంఖ్యలను పోల్చడం, స్థాన విలువలు, చతుర్విధ ప్రక్రియలు కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం, భిన్నాలు, చుట్టుకొలత, వైశాల్యం, బార్ గ్రాఫ్ ద్వారా దృశ్యీకర ణ గణిత భావనలను సులభంగా అర్థం చేయించి గణితం అంటే భయం లేకుండా ఆసక్తితో నేర్చుకొనేల అవగా హన కల్పించవచ్చని ఇలా నేర్చుకున్న విషయాలు ఎక్కువ కాలం గుర్తుంటాయని ఉపాధ్యాయుడు వెంకటేష్ తెలిపారు. అదేవిధంగా ఈ మానవ శరీరం టీఎల్ఎం ద్వారా రక్త ప్రసరణ వ్యవస్థ, కండర వ్యవస్థ, అస్తిపంజర వ్యవస్థ, శరీరంలోని అంతర్భాగాల గురించి సులభంగా విద్యార్థులకు అవగాహన కల్పించవచ్చని పద్మావతి తెలిపారు.

నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఆశిస్తున్న మల్లేపల్లి జగన్



నవతెలంగాణ : మీ కుటుంబ వివరాలు తెలపండి?

జగన్ : మాది నిరుపేద కుటుంబం తల్లి రాములమ్మ, తండ్రి మల్లయ్య, ఇద్దరు సోదరులు, ఒక సోదరి ఇంట్లో అందరూ చదువుకున్నవారమే. మా తల్లిదండ్రులు కూలీ పనులు చేసుకుంటూ ఎంతో కష్టపడి అందరిని చదివించారు. నాకు ఇద్దరు కుమారులు, భార్య అరుణ ఉన్నారు.

నవతెలంగాణ : మీ చదువు ఎలా కొనసాగింది?

జగన్ : నా చదువు ప్రాథమిక పాఠశాల విద్య నుండి హైస్కూల్ విద్య వరకు ఆమనగల్ పాఠశాలలో పూర్తి చేశాను ఇంటర్ గవర్నమెంట్ కాలేజ్ కల్వకుర్తిలో డిగ్రీ బీఆర్.అంబేద్కర్ డిగ్రీ కాలేజ్ బాగ్ లింగంపల్లి బీకాం పూర్తి చేశాను. ఎల్ఎల్‌బి ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తిచేసి ఎంతో కష్టపడి చదివించిన నా తల్లిదండ్రులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను.

నవతెలంగాణ : విద్యార్థి దశలో రాజకీయాలు ఏమైనా చేశారా?

జగన్ : విద్యార్థి దశ నుండి రాజకీయాలు అంటే ఇష్టం తోనే ఇంటర్లో ఎస్ఎఫ్ఐలో క్రియాశీల కార్యకర్తగా పనిచేశాను. డిగ్రీలో ఎస్ఎఫ్ఐ జనరల్ సెక్రటరీగా డిగ్రీలో ఎమ్మెస్ఎఫ్ మాదిగ విద్యార్థి ఫ్రడరేషన్‌లో బాగ్ లింగంపల్లి ప్రెసిడెంట్‌గా పని చేశాను.

నవతెలంగాణ : మీ లక్ష్యం ఏమిటి?

జగన్ : నాగర్‌కర్నూల్ ఎస్సీ పార్లమెంటు నియోజకవర్గం గతంలో కొనసాగిన ఎంపీలందరూ స్థానికేతర్లే కొనసాగారు. ఇప్పుడు స్థానికుడైన నాకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ కేటాయిస్తే విద్యాపై ప్రత్యేక దృష్టి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి నాణ్యతతో పాటు గుణాతకమైన విద్యను అందించడానికి ప్రయత్నిస్తాను. నాగర్‌కర్నూల్ పార్లమెంటు నుండి విద్యా పరంగా ఢిల్లీ స్థాయి వరకు వినిపిస్తాను. బడుగు బలహీన వర్గాలకు విద్య ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి నాగర్‌కర్నూల్ రైల్వే సాధనకు కృషి చేస్తానను. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఇంజనీరింగ్ కళాశాలలో పార్లమెంటు పరిధిలోని పరిహావక ప్రాంతాల్లో మహిళ యూనివర్సిటీ ఏర్పాటుకై కృషి చేస్తాను. నిత్యం పేదల బాధలు తెలిసిన వ్యక్తిగా నిత్యం ప్రజల్లో ఉంటూ వారికి అన్ని విధాలుగా అభివృద్ధికి చెందడానికి కృషి చేస్తాను.

నవతెలంగాణ : ఏమైనా ఉద్యమంలో పాల్గొన్నారా?

జగన్ : తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నాను. 2009 నుంచి 2014 వరకు తెలంగాణ ఉద్యమంలో అనేక జైలుకు వెళ్లడం జరిగింది.

నవతెలంగాణ : సామాజిక కార్యక్రమాలు ఏమైనా చేశారా?

జగన్ : 1998 నుండి 2000 సంవత్సరం వరకు బాల కార్మికుల నిర్మూలన కొరకు రామన్ మెగ్ చేసే అవార్డు గ్రహీత శాంతా శాంతా సింహునా సారధ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో మామిడిపూడి ఫౌండేషన్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్‌లో వాలంటరీగా, కార్యకర్తగా పనిచేశాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పేదరిక నిర్మూలన ఎస్ఈఆర్‌పీ వెలుగులో ఆదిలాబాద్ ఉట్నూరు మండలంలో కమ్యూనిటీ కో-ఆర్డినేరుగా పని చేశాను.

నవతెలంగాణ : కాంగ్రెస్ పార్టీ నీకు ఎందుకు టికెట్ ఇవ్వాలి?

జగన్ : కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుత నాగర్‌కర్నూల్ జిల్లా అధికార ప్రతినిధిగా కల్వకుర్తి దళిత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఏఐసీసీ ట్రెనింగ్ కో-ఆర్డినేటర్‌గా గతంలో పనిచేయడం జరిగింది.

నవతెలంగాణ : ప్రస్తుత మీ లక్ష్యం ఏమిటి?

జగన్ : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా నన్ను నియమిస్తే రికార్డులు పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధితో పాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తాను. బడుగు బలహీన వర్గాల పక్షాన స్థానికంగా ఉంటూ నిలబడతాను.





నూతన ఫంక్షన్ హాల్‌ను ప్రారంభం

నవతెలంగాణ-వంగూరు

మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఖలీల్ రాయల్ ఫంక్షన్ హాల్‌ను ఆదివారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రమేష్ గౌడ్, మండలాధ్యక్షుడు పండిత్ రావ్, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జంగయ్య, ఖదీర్, గఫూర్, సత్యం, సైదులు, మల్లేష్, ప్రజల్, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువకులు కుటుంబానికి భారం కాకూడదు

- ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

యువకులు తల్లిదండ్రులకు, కుటుంబానికి భారం కాకూడదని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన గుర్రం రమేష్ నాగర్‌కర్నూల్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతన కిరాణం షాపును ఆదివారం ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు వారు సాధించిన నైపుణ్యాన్ని పెట్టుబడిగా పెట్టి ఎదగాలన్నారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ డి.బాలస్వామి, గంట్రావ్‌పల్లి పి.చిన్నయ్య, వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, కాంగ్రెస్ నాయకులు మేకల చంద్రయ్య, ధర్మేందర్, యువ నాయకులు బాలింగ చారి, బై రాములు, జంగం పెద్దరాజు, నాగేంద్రం, సుదర్శన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

జానపద కళాకారుల మండల కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-తెలకపల్లి

తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆదేశాల మేరకు తెలకపల్లి మండల కేంద్రంలోని యోగా భవనంలో ఆదివారం మండల జానపద కళాకారుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం గౌరవాధ్యక్షులు కే.ఉదయ్ తెలిపారు. అధ్యక్షులుగా టి.రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా డీ.మధు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, సహాయ కార్యదర్శులుగా సాయిరాం, కోశాధికారిగా భాస్కర్, ప్రచార కార్యదర్శిగా భీమయ్య, శేషు, సలహాదారులుగా శ్రీనివాసులు, శంకర్, పర్వతాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా జానపద కళాకారుల సంఘం కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల జానపద కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా వాసుదేవ్‌పూర్ కడ్తాల్ మండలం ఉమ్మడి మహబూబ్‌నగర్ కల్వకుర్తి నియోజకవర్గం నాగర్‌కర్నూల్ జిల్లా తిలక్ నగర్ కల్వకుర్తి పట్టణం స్థిరపడి కల్వకుర్తి కోర్టులో న్యాయవాద వృత్తి కొనసాగిస్తున్నాను. బీకాం చదివి బ్యాంకు ఉద్యోగిగా స్థిరపడాలనుకున్నాను. కానీ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఎల్ఎల్‌బి చేశాను. బడుగు బలహీన వర్గాలు ఫీజులు చెల్లించలేక పడుతున్న బాధలను ప్రత్యేకంగా చూశాను. అందుకు బడుగు బలహీన పేద వర్గాలకు ఎలాంటి ఫీజు లేకుండా వారి తరఫున వాదిస్తున్నాను. అదేవిధంగా భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు పూర్తి అయిన నాగర్‌కర్నూల్‌కు రైల్వే లైన్ తీసుకురావడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తానని రాజకీయంగా ఎదిగి ఇంకా సేవ చేయాలని ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులుగా టికెట్టు కేటాయించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను.

నవతెలంగాణ-తాడూరు

అంబులెన్స్‌లో ప్రసవం



నారాయణపేటటౌన్ : అంబులెన్స్‌లోనే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నారాయణపేటజిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామానికి చెందిన శివమ్మ పురిటి నొప్పులతో బాధపడుతూ ప్రసవం కోసం ధ న్వాడ అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది కాను కుర్తి గ్రామానికి చేరుకొని.. ఆసుపత్రికి తర లించే క్రమంలో మధ్యలో పురిటి నొప్పులు అధికమయ్యాయి. దీంతో టెక్నీషియన్ సహాయంతో అంబులెన్స్‌లోనే శివమ్మ మగబిడ్డకు జన్మనిచ్చింది. మగబిడ్డకు అంబులెన్స్ సిబ్బంది పురుడు పోసి చికిత్సల నిమిత్తం నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ , శివమ్మ బంధువులు అంబులెన్స్ సిబ్బంది భారత్, పైలట్ అంజిలప్ప ను అభినందించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4

నారాయణపేట-గద్వాల

సోమవారం | ఫిబ్రవరి 19, 2024 | www.navatelangana.com

శుభకార్యాల్లో.. ఎమ్మెల్యే



ధరూర్ : గద్వాల, కే.టీ దొడ్డి మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి హాజరై నూతన వధూ వరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. కేటీదొడ్డి మండలంలోని సుల్తానాపురంలో గృహ ప్రవేశం, మల్దకల్ తిమ్మప్ప స్వామి దేవాలయంలో నామకరణ మహోత్సవం, గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావనం ఫంక్షన్ హాల్‌లో నామకరణ మహోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్యే తన యుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆయా కార్యక్ర మాల్లో మున్సిపాలిటీ చైర్మన్ బీఎస్ కేశవ్, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి , వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, వెంకటేష్ , గట్టు మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, కౌన్సి లర్ శ్రీను, సింగిల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి, బీఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, హనుమంతు నాయుడు, కురుమన్న బజారి , వేణు , భాస్కర్ , కృష్ణ ఆయ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ పాలనలో దేశం అధోగతి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, టీ. సాగర్



నారాయణపేటటౌన్ : పదేళ్ల బీజేపీ పాలనలో భారతదేశం అధోగతి పాలైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ,టీ సాగర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో సీపీఐ(ఎం) జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.60 వేల కోట్ల ఆదాయం ఉన్న ఆదాని నేడు 17 లక్షల కోట్ల రూపాయల ఆదాయంతో ప్రపంచ కుబేరుడు గా మారాడని, మరో వైపు 87 కోట్లభారతీయులు దారిద్ర్యరేఖకు దిగువకు జారిపోయారని అన్నారు. బీజేపీ మతోన్మాద రాజకీయాలతో దేశ ప్రజలను విభజనకు గురి చేస్తున్నదని విమర్శించారు. సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి జీ.వెంకట్రామరెడ్డి మాట్లాడుతూ నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. అన్ని విధాలుగా వెనుకబడిన నారాయణపేటకు కృష్ణ వికారాబాద్ రైల్వేలైన్ పనులు ప్రారంభి ంచాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్‌రామ్, జిల్లా నాయకులు దస్తప్ప, కాశప్ప, బాలప్ప, శివకు మార్,జోషి,మల్లేష్, నర్సింహ, మోహన్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'కి వస్తుసామగ్రి కరువు..!

- పార గడ్డపార లేక పనులకు వెళ్లని కూలీలు
- పనుల వద్ద టెంట్, నీటి వసతులు కరువు
- ఇబ్బందుల్లో ఉపాధి కూలీలు
- ఉపాధి పనుల వద్ద పూర్తిస్థాయిలో

సౌకర్యలు కల్పించాలని కూలీల వేడుకోలు



ఉండవల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు గడ్డపారలు, పారలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, టెంట్లు, నీటి వసతులు కరువయ్యాయి. ఉపాధి పనుల కింద కంపచెట్లు తొలగింపు తదితర పనుల్లో చేస్తున్న వస్తు సామాగ్రీ లేకపోవడంతో పనులకు వెళ్లలేని దుస్థితి నెలకొంది. ఉండవల్లి మండలం లోని బైరాపురంలో దాదాపు 600 మందికి జాబు కార్డులో ఉన్న నమోదు చేసుకున్న కూలీలు 300 మంది ఉన్నప్పటికీ రెగ్యులర్‌గా 250మంది కూలీలు పనులు చేస్తున్నట్లు సమాచారం. పార, గడ్డపార లేక ముద్దులు తీసే పనికి 30 మంది కూలీలు మాత్రమే హాజరవుతున్నట్లు కూలీలు తెలిపారు. ఎండాకాలంలో పనులు లేక ఉపాధి పనులకు రావడానికి సిద్ధంగా ఉన్న కంపచెట్లు, మొద్దులు తీసే పనులకు వస్తు సామాగ్రి లేక పనులకు వెళ్లలేక పోతున్నట్లు కూలీలు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కూలీలకు వస్తూసామగ్రీ, మెటీరియల్ అందజేయాలని కూలీలు కోరుతున్నారు.

రోజుకు రూ.400లు చెల్లించాలి..

ఉపాధి పనులు చేసే కూలీలకు రోజుకు రూ.400లు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని కూలీలు కోరుతున్నారు. ప్రస్తుతం చేస్తున్న పనులకు రూ.200లోపే కూలి పడుతుందని, దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది. పిల్లలను చదివించుకోలేక ఉపాధి పనులకు కూలి పనులకు పంపుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేసిన సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. ఇంటినుంచే వాటర్ బాటిల్ తీసుకొని ఎండలో పని చేసుకుంటున్నామని, సేద తీరడానికి టెంట్ సౌకర్యం లేదని, ఎండలోనే పనిచేస్తూ అనారోగ్య పాలవుతున్నట్లు తెలిపారు. పనుల వద్ద చిన్న చిన్న గాయాలైనప్పటికీ ప్రథమ చికిత్స కిట్స్ అందుబాటులో లేవని, బలమైన గాయాలు తగిలిన కూలీలకు పరిహారం అందించి అందుకోవాలని కోరుతున్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ని నియమించాలి..

బైరాపురం గ్రామంలోని ఉపాధి ఉపాధి పనులు చేయించేందుకు ఫీల్డ్ అసిస్టెంట్‌ని నియమించాలని కూలీల డిమాండ్ చేస్తున్నారు. సీనియర్ మేటితో పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. సరిగా పనులు చూయించక, మాస్టర్ నమోదు గాక అసౌకర్యాల మధ్య పలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు కూలీలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన కూలీలకు పనులు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వ్యవసాయ అభివృద్ధి పనులు చేపట్టాలి..

ఉపాధి పథకం కింద వ్యవసాయ పొలం పనుల అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటివరకు రైతులు పనులు ప్రారంభించలేదని, లెవలింగ్, రాళ్ల కట్టడం మట్టి నింపడం, కంతులు కట్టుకోవడం , చెరువు కుంటలు తదితర పనులు చేపట్టాలని రైతులు సత్య నారాయణ, మద్దిలేటి కోరారు. ఉపాధి హామీ పథకం కింద పనులు చేసేందుకు అధికారులు చర్యలు తీసు కోవాలని కోరారు. లేనిపక్షంలో కూలీలకు పనులు దొరకక ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడతాయని పేర్కొన్నారు.

కూలీలకు సౌకర్యాలు కల్పించాలి..



బైరాపురంలో ఉపాధి కూలీలకు గడ్డపార పారలు వస్తు సామగ్రి లేకపోవడంతో ఉపాధి కూలీలు పనులకు నోచుకోని దుస్థితి. కంప చెట్లు తొలగించే పనులు ప్రభు త్వం కల్పించి నప్పటికీ పనులు చేసేందుకు వస్తు సామాగ్రి లేక దాదాపు 300 మంది కూలీలు ఉపాధి పనులకు వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా కూలీలకు సౌకర్యాలు ఏర్పాటు చేసి ఎండకాలంలో గిట్టుబాటు కూలి పడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- అయ్యన్న , ఉపాధి కూలీ.

ఉపాధి పనులు చేపడ్తున్నాం..

బైరాపురం గ్రామంలో ఇప్పటివరకు కంపచెట్లు చేసే పనులు కొనసాగుతున్నాయని. అవి పూర్తయిన వెంటనే రైతుల పొలాలకు సంబంధించి పనులు కొనసాగిస్తాం. గ్రామ అభివృద్ధి కోసం కూడా ప్రభుత్వం నుంచి అన్ని సహాయక చర్యలతో భాగంగా కంపచెట్లు తొలగించే పనులు చేపడ్తాం. కూలీలకు గడ్డపారలు. పారలు లేనందువలన పనులు చేసేందుకు రావడంలేదని, దీనిపై ఉన్నతాధికారులకు దృష్టి తీసుకువెళ్తాం.

- విజయనాయక్, ఏపీఓ .

మద్యం మత్తులో యువత..!

- డ్రగ్స్, గంజాయి, ఆల్కహాల్ , సిగరెట్లకి బానిస



- మత్తు పదార్థాలకు అడ్డుకట్ట పడేనా..?

గట్టు : దేశ భవిష్యత్‌ను కాపాడాల్సిన యువత నేడు మద్యం, మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్న పరిస్థితి రోజురోజుకు పెరిగి పోతోంది. దీనికి తోడు యువత సమయాన్ని వృధా చేస్తూ తమ భవిష్యత్‌ను ప్రమాదంలోకి నెడుతున్న పరిస్థితి దాపురించిందనడంలో సందేహం లేదు. ఈ పరిస్థితుల్లో యువతని కాపాడుకునేందుకు తల్లిదండ్రులు, ప్రజలు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు విద్యావంతులు, వేధావులు పేర్కొంటున్నారు. పోలీసులు, ప్రభుత్వం ఎంత కట్టడి చేసిన ఎక్కడో ఒక దగ్గర డ్రగ్స్, గంజాయిని యువత పొందుతున్నట్లు సమాచారం. యువత మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా అడ్డుకట్ట వేయా ల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు విద్యావంతులు పేర్కొంటు న్నారు. విద్యార్థులకు ఇంటర్ పరీక్షలు, పై చదువులకు అర్హత , అడ్మి షన్స్ పొందాలన్నా ఆల్క హాల్, డ్రగ్స్ టెస్ట్ చేసి ఈ అలవాట్లు లేనివారికే అనుమతి ఇవ్వాలనే నిబంధన తీసుకురావాలని, ప్రభుత్వ ఉద్యోగాలకు పరీక్షలు రాయాలన్న, ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత సాధించాలంటే అన్ని అర్హతలతో పాటు ఆల్కహాల్ , డ్రగ్స్ క్లీన్ సర్టిఫికేట్ కూడా ఉండాలనే నిబంధనలు పెట్టాలి. ఐటీ బీటి తదితర ప్రైవేట్ రంగ ఉద్యోగాలకు కూడా డ్రగ్స్ సర్టిఫికెట్ తప్పనిసరి చేయాలని, స్వయం ఉపాధికి ప్రభుత్వ రుణాలు ,సబ్సిడీలు పొందాలంటే కూడా డ్రగ్స్ సర్టిఫికెట్ సమర్పించాలనే నిబంధ నలు పెట్టాలి. పెళ్లిళ్ళకి డ్రగ్స్ క్లీన్ సర్టిఫికెట్ నిబంధన పెట్టాలి. పైన పేర్కొ న్న నిబంధనలు కొంత వరకైనా యువతను మద్యం, మత్తు పదార్థాల నుంచి కాపాడగలదని పలువురు పేర్కొంటున్నారు. డ్రగ్స్ ,ఆల్కహాల్ భారీ నుండి యువతకి ఎలా కాపడవచ్చో మీకున్న ఆలోచన చేయాలి ఇప్పుడు గత రెండు సంవత్సరాల క్రితం నుండి మండలానికి రెండు వైన్ షాపులు చొప్పున ఒక్కొక్క గ్రామంలో దాదాపు 10 బెల్ట్ షాపులు వెలిశాయి. వీటితో యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మరుతున్న పరిస్థితి రోజురోజుకు పెరుగుతోందనడంలో సందేహంలేదు. మత్తు, మద్యం వంటివాటికి అలవాటుపడకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడి యు వత రోజురోజుకు బలహీనంగా మారడంతో పాటు క్యాన్సర్ , ఊపిరితిత్తులు తదితర వ్యాధుల బారిన పడి యువత హాస్పిటల్ పాలవుతున్నారని గ్రామా ల్లోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మద్యం, మత్తులను అరికట్టవేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు.

శివుడికి అభిషేకం

ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో మన్నా పురం రూప సంపత్ కుమార్ దంపతులు శివస్వాములతో కలిసి శివుడికి పంచామృతాలు, పండ్ల రసాలతో, విభూదితో అభిషేకం నిర్వహించారు. అనంతరం శివస్వాములకు అన్నదానం (భిక్ష) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయ మల్లన్న గురుస్వామి, దర్మల్లి, ధరూర్ రవి, సీతా రాములు, గోపిరెడ్డి, కంసాలి రవి, చిన్న కిష్టన్న, బక్ర రవి, గవ్వల సీతారాములు, జోలు కిష్టన్న, చాకలి పరుశ, సాయి, మున్నా,ఈశ్వర్, బరాస ఆంజనేయులు, మలరాజు, ఎరుకలి సవరన్న తదితరులు పాల్గొన్నారు.



బంగారు ఆభరణాల అపహరణ

- కేసు నమోదు
- హెడ్ కానిస్టేబుల్ జీ. వెంకటేశ్వర్లు

తెలకపల్లి : 90 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక హెడ్ కానిస్టేబుల్ జీ. వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన శిరీష ఆదివారం అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామం నుంచి అచ్చంపేటలో నాగర్‌కర్నూల్ వచ్చేందుకు బస్సు ఎక్కగా బస్సులో కూర్చున్న ఆమె గుర్తు తెలియని ఇద్దరు మహిళలకు తను కూర్చున్న సీటును ఇచ్చి బ్యాగు సీటుపై ఉంచగా వారు తెలకపల్లి మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ దగ్గర బస్సు దిగి వెళ్లినట్లు శిరీష తెలిపారు. శిరీష తెలకపల్లిలో బ్యాగు చూసుకొగా 90 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురై నట్లు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వెంటనే వారు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శిరీష తండ్రి శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.



కరాటే బెల్ట్‌ల అందజేత

ఊట్కూర్ : కరాటే బెల్ట్‌లను మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అందజేశారు. ఆదివారం మక్తల్ పట్టణంలో డ్రాగన్ షోటోఖాన్ కరాటే టు ఇండియా కరాటే బెల్ట్‌ల అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి హాజరై చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. ఎంపీపీ



పెద్దకొత్తపల్లి : మండలంలోని మారడం గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి ఆహ్వానం మేరకు ఆయన కుమార్తె వివాహానికి నాగర్ కర్నూల్ వివాహానికి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సీనియర్ నాయకులు చంద్రయ్య యాదవ్, వెన్నచర్ల ఎంపీటీసీ రవి కుమార్ , మాజీ ఎంపీటీసీ తమటం వెంకటస్వామి గౌడ్ , సింగిల్ విండో డైరెక్టర్ బాలు నాయక్ ,ఉప సర్పంచ్ శ్రీదర్ రావు, అమ్మనాయక్ , మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న బాలయ్య , వేడుక రావు పల్లి తాండా విద్యా కమిటీ చైర్మన్ శ్రీను నాయక్ , బోదాస్ నిరంజన్ గారు, శ్రీహర్ రావు , సందు జగన్ , యాదవ్ సంఘం అధ్యక్షుడు శంకర్ యాదవ్ , మేకల శంకరయ్య , పెబ్బేటి రేణయ్య , సందు సత్యం, గన్నోజు బ్రహ్మయ్య , సంపంగి కృష్ణ , శేఖర్ , పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

రేపు జమ్ములమ్మ, ఎల్లమ్మ జాతర

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్‌లో మంగళవారం జమ్ములమ్మ, ఎల్లమ్మ జాతర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శంకర్‌గౌడ్, రాంచందర్‌గౌడ్, జగదీష్‌గౌడ్, నరహరిగౌడ్ కుటుంబ సభ్యులు ఆదివారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. జాతర ఏర్పాట్ల పనులు కొనసాగుతున్నట్లు వారు తెలిపారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

శివస్వాముల పాదయాత్ర



ఊట్కూర్ : మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలో చిలుకూరి బాలాజీ స్వామి దేవాలయం అర్చకులు సురేష్ ఆత్మ రామోజీ ఆధ్వర్యంలో ఇడ్లూర్ శంకర్ లింగేశ్వర స్వామి దేవాలయం వరకు శివ స్వాములు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములతో పాటు కాంగ్రెస్ మండల,స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

డ్రామాలో జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ప్రతిభ



తిమ్మాజిపేట : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎన్‌జీసీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రామ, మోనో యాక్షన్ పోటీలలో తిమ్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రాజేష్ పాల్గొని తన ప్రతిభ కనపర్చి మొదటి బహుమతి దక్కించుకున్నాడు. దీంతో డీఎస్ఓ కృష్ణారెడ్డి గైడ్ టీచర్ కిరణ్ కుమార్‌కు ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, జిల్లా విద్యా శాఖ అధికారులు విద్యార్థిని అభినందించారు.

మైసమ్మను దర్శించుకున్న ఎంపీపీ

పెద్దకొత్తపల్లి : మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ శివారులో వెలసిన నాయినోనిపల్లి మైసమ్మ దేవత ఆదివారం ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాయనోనిపల్లి దేవాలయ చైర్మన్ బుడుగు శ్రీనివాస్ యాదవ్ ఆలయ సిబ్బంది ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌ను, శాలువా కప్పి సన్మానించారు. ఆయనతోపాటు సీనియర్ నాయకులు చంద్రయ్య యాదవ్ , మాజీ సింగిల్ విండో చైర్మెన్ బాలస్వామి వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్లను కూడా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మల్లయ్యకు నివాళి

నవతెలంగాణ - కల్వకుర్తి

మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన మల్లయ్య రెండవ వర్ధంతి కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా మల్లయ్య గ్రామానికి ఎంతో సేవ చేశారని, ఆయన చేసిన సేవలు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, శానవాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

